క్లుప్తంగా

క్రీడా పోటీలకు రావాలని ఎస్పీకి ఆహ్వానం



ఆహ్వానపత్రిక ఇస్తున్న కామేష్ తదితరులు

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం క్లబ్‌లో ఈనెల 14న జరగనున్న జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు హాజరుకావాలని ఎస్పీ రోహిత్‌రాజుకు జైభీమ్‌రావు భారత్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమీయుద్దీన్ ఆహ్వానపత్రిక అందజేశారు. కొత్తగూడెంలోని కార్యాలయంలో ఎస్పీకి సోమవారం వారు ఆహ్వానపత్రిక అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెల్లా రాజేష్, లారెన్స్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

పాల్వంచ: స్థానిక బొల్లేరుగూడెంలోని గ్రంథాలయానికి కేఆర్‌కె.శర్మ జ్ఞాపకార్థం కూతురు కేటీపీఎస్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కె.రాధ, అల్లుడు ఉపాధ్యాయులు కృష్ణమోహన్ రూ.10 వేల విలువ చేసే పుస్తకాలను సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు. హెచ్‌ఎం కె.మంగమ్మ, ఉపాధ్యాయులు జి.రత్నకుమారి, బి.ప్రతిమ, నాగరాజు, నాయకులు ఉపేందర్, ఈశ్వర్, మురళీనాయక్, లైబ్రేరియన్ మధుబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతి



సురేష్ (ఫైల్)

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ, మున్నూరుకాపు కాపు సంఘం నాయకుడు రోకటి సురేష్(58) మృతి చెందారు. వారం రోజులుగా ఆయనకు జ్వరం వస్తుండడంతో కొత్తగూడెంలో చికిత్స చేయిస్తుండగా ఆదివారం రాత్రి గుండెపోటు రాగా మృతి చెందాడు. సురేష్‌కు భార్య శిరీష, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా, సురేష్ మృతదేహం వద్ద వైరా, కొత్తగూడెం ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. అలాగే, మాజీ ఎమ్మెల్యేలు లావుడ్యా రాములునాయక్, బానోత్ చంద్రావతి, మదన్‌లాల్ సతీమణి మంజుల, ఎంపీడీఓ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరామ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, అల్లాడి నరసింహారావు, మంగీలాల్ నాయక్, మండే వీరహనుమంతరావు, యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, ఎస్‌కె.సాబీర్‌పాషా, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్‌కె.నాగుల్‌మీరా, యాసా నరేష్, బానోత్ ధర్మా, ఆకుల గాంధీ, శీలంశెట్టి వీరభద్రం, ఆకుతోట ఆదినారాయణ, వల్లాల ప్రసాదరావు, బాలిశెట్టి సుందర్‌రాజు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు కూడా నివాళులర్పించారు.

అన్నదానం

టేకులపల్లి: మండలకేంద్రంలోని బోడు ఎక్స్‌రోడ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఆనవాయితీ ప్రకారం నిమజ్జనం అనంతరం మరుసటి రోజు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం సతీమణి లక్ష్మి ప్రారంభించగా గుడిపూడి మోహన్‌రావు, గుడిపూడి సత్యనారాయణ, గజ్జెల రామశేఖర్, నోముల భానుచందర్, నాగినేని నరసింహారావు, నోముల కళావతి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, జయంత్, కేవీ చారి, సూర్య, హరీశ్, విజయ్, రాములు, వెంకటయ్య, నరేష్ పాల్గొన్నారు.

లాభాల వాటా రూ.20 వేలు చెల్లించాలి

ఇల్లెందు: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటాలో రూ.20 వేలు ఇవ్వాలని, కార్మికుల జీతాలు పెంచాలని, వేతనంతో కూడిన పండుగ సెలవులు ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందులో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు యాకుబ్‌షావలీ, నబీ, రాంసింగ్‌లు మాట్లాడుతూ... ఈ విషయమై ఈ నెల 12న ప్రజాభవన్‌కి తరలి వెళ్లి ఆందోళన నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనను విజయవంతం చేయాలి

పాల్వంచ: ఈనెల 14న జిల్లా కేంద్రంలో నిర్వహించే లంబాడీల ఆందోళన కార్యాక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు కుశ నాయక్ అన్నారు. సోమవారం స్థానిక పాత మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ ప్రధాన కార్యదర్శి దేవీలాల్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోతు భద్రు, ధర్మసోతు ఉపేందర్, శంకర్, పరమేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

దుర్గంధ నిలయాలు..

- ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, మురుగునీరు
- ఉధృతమవుతున్న దోమలు.. జ్వరాల బారిన ప్రజలు
- యజమానులపై చర్యలకు పంచాయతీల మౌనం

బాలాజీనగర్‌లోని ఒక ఇంటి ఆవరణలో నిండిన వరదనీటిలో పాకురు





సుభాష్‌నగర్‌లోని ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు

ఇల్లెందురూరల్: నెల రోజులుగా కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు, ఖాళీ స్థలాలు జలమయమయ్యాయి. వరద నీరు పోయే మార్గం లేక వర్షాలు తగ్గినా ఆయా ప్రాంతాల్లో నేటికీ నీరు నిల్వగానే ఉంది. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు పెరిగి దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో పల్లె వాసులకు రాత్రివేళ నిద్ర కరువైంది. పల్లెల్లో పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామని చెబుతున్నా ఖాళీ స్థలాల్లో ఏపుగా పెరిగిన మొక్కలే వారి పనితీరును ప్రశ్నిస్తున్నాయి.

ఉధృతమవుతున్న జ్వరాలు..

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పల్లెల్లో పారిశుద్ధ్యం అధ్వాన స్థితికి చేరుకుంది. నిధుల లేమితో అరకొర పనులతో అధికారులు పల్లెపాలనను నెట్టుకొస్తున్నారు. దీంతో ప్రస్తుతం పల్లెవాసులు విషజ్వరాలతో వణికిపోతున్నారు. చేతులు, కాళ్లలో వణుకు, నీరసం తదితర లక్షణాలతో ఆస్పత్రులకు వస్తున్న బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దోమల నివారణకు అవసరమైన ఫాగింగ్ యంత్రాలు ప్రతీ పంచాయతీకి ఒకటి అందుబాటులో ఉంది. కానీ వాటిలో అత్యధికంగా మరమ్మతులు గుర్రై మూలకు చేరాయి. నిధుల లేమి పేరుతో పంచాయతీ కార్యదర్శులు వాటిని పట్టించుకోవడమే మానేశారు. దీంతో పల్లెల్లో ఫాగింగ్ పనులు పూర్తిగా స్తంభించాయి. కనీసం బ్లీచింగ్ చల్లే పనులు కూడా చేపట్టకపోవడంతో పల్లెవాసులు కోతులు, కుక్కలతోపాటు దోమలతోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

పంచాయతీల ప్రేక్షక పాత్ర..

ఇళ్ల మధ్యన ఉన్న ఖాళీ స్థలాలతో చుట్టూ ఉన్న ప్రాంత వాసులు అనేకరకాలుగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ యజమానులు పట్టించుకోవడం లేదు. గతంలో ఇలాంటి స్థలాలను గుర్తించి నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించిన పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుతం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ఫలితంగా ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు ప్రజలకు కొత్త సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. గుర్తించిన ఖాళీ స్థలాలు శుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులు కఠినంగా వ్యవహరించాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి గడువు విధించడం వరకే పరిమితం కాకుండా నిర్లక్ష్యంగా ఉండే వారిపై ఖచ్చితంగా జరిమానా విధించాలి. ఆ సొమ్ముతో ఆయా స్థలాలను చదును చేయించి మొక్కలు నాటించాలి.

చెరువులను తలపిస్తూ..

ఖాళీ స్థలాలు, విశాలంగా ఉన్న ఇంటి ఆవరణలు భారీ వర్షలతో వచ్చిన వరదనీటితో చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని చోట్ల పచ్చని పాకురు పేరుకుపోయి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. ఖాళీ స్థలాల చుట్టూ ఉన్న కొందరు భవన నిర్మాణ సామగ్రి వేయడం, వేసిన వారు తొలగించకపోవడం, కొందరైతే కుళ్లిన వ్యర్థాలు తీసుకొచ్చి పడేస్తుండటంతో ఈగలు, పందులు వచ్చి దుర్గంధభరితంగా తయారు చేస్తున్నాయి. పలు ప్రాంతాల్లో వర్షం నీటితోపాటు మురుగునీరు వచ్చి చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఫలితంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. డ్రెయినేజీలు సరిగా లేని ప్రాంతాలలో సైతం మురుగునీరు నిల్వ ఉంటూ దోమలకు ఆవాసంగా ఉంటున్నాయి. పంచాయతీ అధికారులు సైతం నిర్లక్ష్యంగా ఉండటంతో పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

దోమలతో నిద్రపట్టడం లేదు



ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, నిల్వ ఉన్న నీటి కారణంగా దోమల ఉధృతి అధికంగా ఉంది. రాత్రి వేళలో దోమల వల్ల నిద్ర కూడా పట్టడం లేదు. నివారణ కోసం ఖాళీ స్థలాలను శుభ్రం చేయించడంతోపాటు పల్లెల్లో ఫాగింగ్ పనులు చేపట్టాలి.

– యాటకూరి లీలావతి, సుభాష్‌నగర్

యజమానులకు నోటీసులు ఇస్తాం



తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకోవాలని సూచిస్తూ ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇస్తాం. స్పందించకుంటే జరిమానా విధిస్తాం. పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చి దోమల నివారణ కోసం ఫాగింగ్ పనులు ప్రారంభిస్తాం.

– చిరంజీవి, ఎంపీఓ, ఇల్లెందు

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిద్దాం..



ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ



పాల్వంచరూరల్: రాజకీయ నాయకుల సమావేశం

ఇల్లెందురూరల్: పరిషత్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ కోరారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్‌బూత్‌లపై రాజకీయ పక్షాలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శికి తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు. సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రేపు తుది ఓటర్ల జాబితా

పాల్వంచరూరల్: ఓటర్లు, పోలింగ్ మూసాయిదాపై అభ్యంతారులు తెలియజేయాలని, రేపు (బుధవారం) పూర్తిస్థాయిలో ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని ఎంపీడీఓ కె.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఓటర్ల ముసాయిదాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీఓ చెన్నకేశవులు, నాయకులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తాళ్లూరి రవి రాజకీయ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవి మాట్లాడుతూ... ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు, అభిప్రాయాలు ఉంటే తెలియజేయాలని రాజకీయ నాయకులను కోరారు.

టేకులపల్లి: మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఎంపీడీవో బైరు మల్లేశ్వరి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించారు.

హామీ అమలుచేయాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఆటోడ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని అన్ని అడ్డాల అధ్యక్ష కార్యదర్శులతో సోమవారం స్థానిక శేషగిరిభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, ఉపాధ్యక్షుడు ఆర్లెళ్ల కృష్ణ, పట్టణ కార్యదర్శి పాషా, కిరణ్, గాబ్రియల్, మంద శ్రీను, భద్రం, విజ్జి, రాంబాబు, సురేష్ ఉన్నారు.

హెచ్‌ఐవీపై కళాజాత



కళాజాతను ప్రారంభిస్తున్న పుల్లారెడ్డి

కొత్తగూడెంఅర్బన్: జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం హెచ్‌ఐవీపై కొత్తగూడెంలో కళాజాతతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి జెండా ఊపి పల్లె సుద్దుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఎయిడ్స్, నివారణ సంస్థ మేనేజర్ సత్య కుమార్, సెక్యూరి సంస్థ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, జీఎస్ఎం కావేరి, వైఆర్‌జీకే ఎల్‌డబ్ల్యూ స్కీం సూపర్‌వైజర్, లింక్ వర్కర్స్, కళాకారులు రాము, గురవయ్య, రాంబాబు, సత్యనారాయణ, నాగలక్ష్మి ఉన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



ప్రతిజ్ఞ చేయిస్తున్న సెక్యూరిటీ అధికారులు

సింగరేణి (కొత్తగూడెం): సెక్యూరిటీ సిబ్బంది ప్రతీ రోజు వ్యాయామం, చేస్తూ మంచి ఆహారపు అలవాట్లు ఉండి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సెక్యూరిటీ జీఎం సిహెచ్.లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా పరిధిలోని సింగరేణి సెక్యూరిటీ కార్యాలయంలో సోమవారం 36వ, బ్యాచ్ సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలు ఎస్‌అండ్‌పీసీ విభాగం ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తుందన్నారు. అనంతరం ఎస్ఎస్‌వో జాకీర్ హుస్సేన్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి వందన సమర్పన చేశారు. డి.నారాయణరెడ్డి ఉన్నారు.

యోగా శిక్షణ ప్రారంభం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలోని కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు రుద్రంపూర్‌లోని ప్రగతివనంలో సోమవారం ఏరియా జీఎం ఎం.శాలేంరాజు, సేవా అధ్యక్షురాలు మధురవాణితో కలిసి యోగా శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రతీరోజు నిర్వహించటం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నారు. ఉద్యోగుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక శ్రేయస్సు కోసం యోగా శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయన్నారు.

ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి..



ఆందోళన చేస్తున్న నాయకులు

ఇల్లెందు: నియోజకవర్గ మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయం ముట్టడించారు. సంఘం పట్టణ అధ్యక్షులు సాల్మాన్ రాజ్ మాట్లాడుతూ.. మాలలు, అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్న రోస్టర్ విధానం రద్దు చేయాలని కోరారు. సునీల్, పీజే సుందరం, కమలాకర్, రామకృష్ణ, బాబురావు, శ్రీనివాస్, సుందర్‌పాల్, ప్రభుదాస్, నరసయ్య, దేవరాజ్, దాస్ ఉన్నారు.

'మత్తు' నియంత్రణలో విఫలం

ఇల్లెందురూరల్: డ్రగ్స్, గంజాయి, పొగాకు ఉత్పత్తులు వంటి మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్ ఆధ్వర్యంలో సోమవారం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని సిబ్బందికి అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ , జిల్లా కార్యదర్శి పర్షిక రవి, మోతీలాల్, లాజర్, సమ్మయ్య, రమేష్, రవి, ఉపేందర్, కృష్ణ పాల్గొన్నారు.

ఎన్‌సీడీ యాప్‌లను రద్దు చేయాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఎన్‌సీడీ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... ఏఎన్ఎంలు గ్రామాల్లో అనునిత్యం ప్రజల ఆరోగ్యానికి పనిచేస్తున్నారని, వారిపై రోజుకు ఒక యాప్‌ను పెట్టి అసలు చేయాల్సిన పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. అదనపు పనుల నుండి మినహాయించాలని, లేని పక్షంలో పనులను బంద్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీఎంహెచ్‌ఓ జయలక్ష్మికి వినతిపత్రం అందజేయగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రియాంక, ప్రధాన కార్యదర్శి సారిక, ఉమాదేవి, సీత, శశి, ధనలక్ష్మీ, శారద, బాలనాగమ్మ, పుష్ప, ఈరమ్మ పాల్గొన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పాటిల్

సూపర్‌బజార్(కొత్తగూడెం)/కొత్తగూడెం టౌన్: రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యాన ఈనెల 19, 20, 21వ తేదీల్లో హైదరాబాద్‌లో ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో జరగనుంది. ఈ కార్యక్రమ పోస్టర్లను కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్ సోమవారం వేర్వేరు ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని రంగాల్లో మాదిరిగానే ఫొటోగ్రఫీ రంగంలోనూ మార్పులు వస్తున్నందున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫొటోగ్రాఫర్లు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర సుధాకర్‌రెడ్డి, వనచర్ల రామకృష్ణతో పాటు జిల్లపల్లి నాగరాజు, ముత్యాల రాజేష్, తెలంగాణ శంకర్, గాయత్రి ప్రభాకర్, మస్తాన్ వలీ, నామా నరేష్, హరినారాయణ, రవికుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ఫొటోగ్రాఫర్లు నైపుణ్యాలు పెంపొందించేందుకు ఎక్స్‌పో శిబిరాలు ఉపయోగ పడతాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో వాల్‌పోస్టర్లను మండలకేంద్రంలో ఆవిష్కరించారు. సంఘం మండలాధ్యక్షుడు ఆమెడ రమేష్, కార్యదర్శి భూక్య రవికుమార్, సభ్యులు సైదులు, రాజేష్, రమేష్, అరుణ్, రాహుల్, నాయకులు రెడ్యానాయక్, బండ్ల రజిని, బోడ సరిత, కాలె ప్రసాద్, మూడ్ గణేష్, రజియా ఉన్నారు.

న్యాయమూర్తిపై దాడి సమంజసం కాదు



మాట్లాడుతున్న సత్యనారాయణ

కొత్తగూడెంటౌన్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిపై దాడికి పాల్పడటం సమంజసం కాదని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలోని లైబ్రరీ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయమూర్తి ఛాంబర్‌లోకి ప్రవేశించి మూడు రోజుల క్రితం ఒక పార్టీకి చెందిన వారు బెదిరింపులకు పాల్పడటం, దౌర్జన్యంగా బెదిరింపులకు గురి చేస్తూ మాట్లాడటం పిరికిపంద చర్య అన్నారు. ఈ విషయాన్ని కొత్తగూడెం బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జి.గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, ఉప కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ ఉప్పు అరుణ్, కె.చిన్ని కృష్ణ, ఆడపాల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై విచారణ



నర్సరీని పరిశీలిస్తున్న అడిషనల్ డీఆర్‌డీఓ రవి

జూలూరుపాడు: మండలంలోని చింతలతండా పంచాయతీ ఉపాధి నర్సరీని అడిషనల్ డీఆర్‌డీఓ రవి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకంలో అవినీతి, అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ చేపట్టాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోత్ దుర్గాప్రసాద్ ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నర్సరీల్లో నేమ్ బోర్డులు, మొక్కలకు కట్టే స్టిక్‌లకు సంబంధించిన పేమెంట్లను ఇతరుల ఖాతాల్లో జమ చేశారని ఆరోపణలు నేపథ్యంలో నర్సరీలో నేమ్ బోర్డులు, కర్రలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ రవికుమార్, మాజీ సర్పంచ్ భూక్యా రాములు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ శాంతి ర్యాలీ



నిరసన తెలుపుతున్న నాయకులు

టేకులపల్లి: లంబాడీలపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, రెండు తెగల మధ్య గొడవలు సృష్టించడం సరైంది కాదని కోర్టులో కేసు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లంబాడీ సంఘాలు, నాయకుల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం తహసీల్దార్ ఎల్.వీరభద్రంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దారావత్ ప్రేమ్‌చంద్, భూక్య లాలు, మూడు హుస్సేన్, శివ, ఇస్లావత్ లక్ష్మణ్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాజేష్, రవిరాథోడ్, కిషన్, బానోత్ రామా, సురేందర్, బోడా పుణ్య, సురేష్, సైదులు, రమేష్, కిశోర్ సింగ్, హాతిరాం, మంగీలాల్, గణేష్ మహారాజ్, కిషన్, అనిల్ తదితరులు ఉన్నారు.

పెన్షన్లు పెంచాలి..

సూపర్‌బజార్(కొత్తగూడెం): పెన్షన్లు పెంచకపోతే రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చి వేస్తామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ములకలపల్లి రవి మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మంద వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బుట్టి సరేష్, మహిళా అధ్యక్షురాలు బోడ అమ్మి, జిల్లా కార్యదర్శి దామెర్ల సర్వేష్, సునీత, సత్తిబాబు, సాయి, చైతన్య, కృష్ణ, సోమయ్య, గురునాథం, లత, సమ్మక్క, రజిత, సుహాసిని, నవీన, నాగలక్ష్మీ, హుస్సేన్, రాంబాబు, శ్రీహరి, ఫకీరయ్య ఉన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన



ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

పాల్వంచ: ఫిజియోథెరపీతో ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కేఎల్‌ఆర్ విద్యాసంస్థల చైర్మన్ కె.నాగమణి అన్నారు. సోమవారం వరల్డ్ ఫిజియోథెరపీ డే పురస్కరించుకుని కేఎల్‌ఆర్ ఫిజియోథెరపీ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ సునీల్ రావు, అధ్యాపకులు డాక్టర్ అర్చన, డాక్టర్ ప్రియాంక, గాయత్రి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారావు విద్యార్థులు ఉన్నారు.

పాలకుల విధానాలతో అన్యాయం

ఇల్లెందురూరల్: పాలకుల విధానాలతోనే ఆదివాసీలకు తరతరాలుగా అన్యాయం జరుగుతోందని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకుడు వజ్జ సురేష్, మండల కార్యదర్శి కొడెం బోస్ ఆరోపించారు. మండలంలోని సీఎస్పీ బస్తీ పంచాయతీ పరిధిలో ఆదివాసీ గిరిజన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనక శ్రీకాంత్, తోలెం కుమారి, మూతి జయసుధ, తాటి కుమారి, స్వర్ణలత, తాటి శ్రీను, చింత కోటేశ్వరరావు, ఈసం లక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌వోలకు సన్మానం

టేకులపల్లి: టేకులపల్లి రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్, వీరస్వామి, వెంకటేశ్, అరుణ, శిరీషా, విజయ, ప్రసాద్‌లు వీఆర్వోలుగా నియమితులు కావడంతో వీరిని సోమవారం సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్ వీరభద్రం, డీటీ, ఆర్ఐలు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు/ ఇల్లెందురూరల్/ టేకులపల్లి: ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో, ఇల్లెందు, టేకులపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. రక్తదానం, అన్నదానం చేశారు, ఆస్పత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, రవీందర్, ఎస్సై రాజేందర్ ఎమ్మెల్యే కోరం దంపతులకు గజమాల వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కోరం సురేందర్, పులిగళ్ల మాధవరావు, ఎంసీ నాగిరెడ్డి, పింగళి నరేష్, మేకల మల్లిబాబు యాదవ్, కళ్లం కోటిరెడ్డి, ఇమాం, కొక్కు నాగేశ్వరరావు, ఎస్‌కే.జానీ, జానీబాబా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియేల్, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, వెంకటేశ్వర్లు, బొల్లి రాజు, రాము, చెన్నూరి కృష్ణ, కిన్నెర నర్సయ్య, కిరణ్, తాటి భిక్షం, పూనెం సురేందర్, కృష్ణప్రసాద్, లక్ష్మణ్, స్వప్న, వారా రవి, ఈశ్వర్, స్వాతి, లలిత, కల్తీ పద్మ, చుక్కమ్మ, సత్యనారాయణ, సుదర్శన్ కోరి, శ్రీదేవి, యదళ్లపల్లి అనసూర్య, వెంకటమ్మ, స్వరూప, నిర్మల, వెంకటలక్ష్మీ, జాఫర్, వెంకన్న పాల్గొన్నారు.

స్వయం ఉపాధి దిశగా అడుగులు ..

ఇల్లెందురూరల్: మహిళలు స్వయం ఉపాధి లక్ష్యంగా కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. ముస్లిం మైనారిటీ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కుట్టు మిషన్లను మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, మాజీ వైస్‌ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, తాటి యశోద తదితరులు పాల్గొన్నారు.